అందమయిన కేశములు వంశపారంపర్యముగా రావచ్చును. అయితే ఎక్కువగా కేశవర్ధిని వలనను మరియు చిన్నతనములో తీసికొన్న శ్రద్ధవలనను కేశసౌభాగ్యము శాశ్వతముగా నుండగలదు. చిన్నతనములోనే కేశవర్ధినితో కేశముల ఆరోగ్యమునకు పునాది వేయుము; మీ పిల్లలకు అకాలములో నెరయుట, బట్టతల లేర్పడుట తప్పింపుడు.

బలహీనములైన చేశులలో కండరములను వృద్ధి చేయగల్గునట్లుబొత్తిగా వెంట్రుకలే లేని తలలలో సైతము కేశవర్ధినితో కేశములు వృద్ధి చేయవచ్చును.

మీ పిల్లలకు మంచి అందమైన కేశములు పెంచగలమార్గ మున్నపుడు ఇతరుల పిల్లలను చూచి అసూయపడెద రేల? మీ బిడ్డల శిరోజములవిషయమై అశ్రద్ధచేసి శిక్షింపకుడు. 7

కేశవర్ధిని

నామెకు ప్రతిదినమును
దీర్ఘమైన అందమైన
కుంతలముల నిచ్చుటకు వాడుడు.

కేశవర్ధిని అణాలు 0-12 0
కేశవర్ధిని షాంపూ ,, 0-12-0
కేశవర్ధిని క్రీం రూ. 1- 0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,
158, తిరువెంకటస్వామి రోడ్డు,
ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

గమనిక :— దీనిపోలిన యితర యిమిటేషన్ నూనెలకొని మోసపోవద్దు. మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్స్" అను పేర్లనుచూచి తీసికొనుడు.

లక్ష్మీ బ్రాండు
(ప్రజ్ఞరత్న)
పూజా అత్తరు
అన్ని నాణ్యములను
శీఘ్రముగ పోగొట్టును
అమర్ చంద్ శోబాచంద్, P. T. Madras

బహిష్ఠు నిలిచి పోయిన డా॥ ఖాన్ గారి "త్రి నాట్" మాత్రలతో తప్పక బహిష్ఠు సక్రమముగా అగును. నిరపాయకరమైనది. సీసా ఖరీదు రు 5-8-0 వైద్యసలహాకు వ్రాయుడు
B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T. No. 21343)

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్ జిర్
SUNDARI ELIXIR
ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
కమిస్టు లందరివద్ద దొరుకును
K. S. Mehta & Co, Madras
హైదరాబాదు ఏజంట్లు
సెంట్రలు మెడికల్ స్టోర్స్, సికిందరాబాదు.

Allenburys
Glycerine & Black Currant PASTILLES
అలెంబరీస్ పాస్టిలెస్
ఆదగ్గును
నివారించును.
P 2-37

జ్వరమునకు
కార్బిస్
ఓరు మిక్సర్
ఉపయోగించండి
దాదా బ్రదర్స్, పి. టి. మద్రాసు.

శ్రీ దిగవల్లి వేంకటశివరావుగారి విమర్శ

శ్రీ చదలవాడ పిచ్చయ్య

శ్రీ దిగవల్లి వెంకటశివరావుగారు మా సంఘం ప్రకటించిన "వీరేశలింగ వర్ధంతి" సంచికను విమర్శిస్తూ జూన్ 14, 15, 16, 17, 20 తేదీల ఆంధ్రపత్రికలో వ్యాసాలు వ్రాశారు. మా సంఘం "వీరేశలింగంగారి వర్ధంతి" సంచికను ప్రకటించి, ఉత్సవాలనుజరిపి, ప్రహసనాలను ముద్రించి పంతులుగారిని 'కామ్రేడ్'గా ప్రదర్శించిందనే నిందను ఆపాదించారు. వీరిలా యెందుకు వ్రాశారో కారణాలను తెల్పుకుందాం. మా సంఘమే పంతులుగారిని కామ్రేడ్ గా చేసిందో, శ్రీ శివరావుగారే పంతులుగారిని 'కామ్రేడ్'గా సృష్టించారో పరిశీలించి గ్రహించుదాం.

వీరేశలింగంగారు సాంఘిక దురాచారాలకు, మూఢనమ్మకాలకు, కుల మతద్వేషాలకు వ్యతిరేకంగా పోట్లాడారు. నూతన విజ్ఞానాన్ని, నూతనసంస్కారాన్నీ ఆంధ్ర జాతీయాభ్యుదయంకోసం వినియోగించడానికి సాహిత్యకళనే ఆయుధం పెట్టుకొన్నారు. అభ్యుదయసారస్వత నిర్మాణానికి మూలపురుషులయ్యారు. పంతులుగారు నిర్మించిన అభ్యుదయ సారస్వత పునాదులమీదనే సాహిత్యభవనాన్ని నిర్మించడానికి మా సంఘం కృషిచేస్తోంది. వారు చూపిన మార్గాలను అనుసరించి ముందుకుపోవడానికి ప్రయత్నిస్తుంది. ఆ అభిప్రాయాలతో, ఆయా ఆశయాలను సాధించడానికే మా సంఘంపంతులుగారి 'వర్ధంతి'ని జరిపింది. సంచికను ప్రకటించింది. ప్రహసనాలను ప్రచురించింది.

శ్రీ శివరావుగారిని 'వర్ధంతి' సంచికకు వ్యాసం అడిగాం. "సనాతన ధర్మమేమైనది?" "పంతులుగారు యుగపురుషులు గాదు." అన్న వ్యాసాలు యిచ్చారు. రెండు వ్యాసాలు 'వర్ధంతి' సంచికకు సంబంధం లేకుండా వున్నాయి. పైగా పంతులుగారిని "యుగపురుషులుగాదు" అన్న వ్యాసంలో రూపించారు. అందువల్ల సంపాదకవర్గం రెండువ్యాసాలు ప్రకటించలేకపోయింది. అవే ఆంధ్రపత్రికలో కొంతకాలానికి "సనాతన దర్మమేమైనది"అన్న పేరుతో రెండు వ్యాసాలుగానూ, 'కామ్రేడ్' "వీరేశలింగం పంతులు" అన్న పేరుతో అయిదు వ్యాసాలుగానూ ప్రకటించబడ్డాయి.

ఆంధ్రజాతీయాభ్యుదయానికి, నూతన వికాసానికి, సారస్వతి పురోభివృద్ధికి మూలపురుషులైన పంతులుగారి 'వర్ధంతి'వుత్సవం అనేకగ్రామాలలోను, పట్టణాలలోను మా సంఘం యాజన్యాన ఇతరసంఘాల సహకారంతో జయప్రదంగా జరిగింది. ఇదివరకెన్నడూ జరగనంతగా వర్ధంత్యుత్సవాన్ని ఈసారి జరిపించగలిగాం. ఒక పుత్తమవీరుని సంస్మరించాం. పూజించాం. భక్తి ప్రేమలను వెల్లడించాం. పంతులుగారి ఆశయాలను సాధించడానికి ప్రతినతీసుకొన్నాం. మా సంఘంచేసిన కృషినిబలపరుస్తూ జాతీయ పత్రికలిచ్చిన అభిప్రాయాలను చూడండి.

అభిప్రాయాలు

"ఈ రజతవర్ధంత్యుత్సవ సందర్భంలో యిట్టి సంచికను వెలువడజేసిందుకు, ఆంధ్ర రాష్ట్ర అభ్యుదయరచయితలసంఘం" వారిని మేము అభినందిస్తున్నాం...మహామహుని వర్ధంతిని పురస్కరించుకొని ప్రఖ్యాతరచయితల వ్యాసాలను సంపుటీకరించి ముద్రించుటయు ముదావహం" అని ఆంధ్రప్రభ 28 మే 1944 లో అభిప్రాయం వ్రాసింది.

"పంతులుగారు నిముషమైనా వ్యర్థపుచ్చక అనేకరంగములలో యెంతెంతో సేవచేసిన వారు. వారివర్ధంతి జరుపుట, వర్ధంతి సంచికను ప్రచురించుట ఎంతైనా చెప్పుకోదగినసంగతులు, అని 28 మే 1944 ఆంధ్ర పత్రికలో అభిప్రాయాన్ని వ్రాశారు.

"వర్ధంతి సంచికవిషయంలో అభ్యుదయ రచయితలసంఘంవారిని మిక్కిలి అభినందిస్తున్నాం. వీరేశలింగసంస్కర్త తనజీవిత కాలంలో సాధించిన బహుళోద్యమసాఫల్యతలను ఈసంచికలోని వివిధములైన వ్యాసావళిలో వివరీకృతంచేశారు....ఆంధ్రవిశారదులగుపంతులుగారిని పూజించిన అభ్యుదయరచయితల సంఘంవారికి మా అభినందనములు" అని 1 జూన్ 1944 ఆంధ్రమహిళ పత్రపత్రికలో వ్రాశారు.

ఈపత్రికలు కమ్యూనిస్టుపత్రికలుకావు. కాంగ్రెసు సాంప్రదాయాలనే బలపరుస్తుంటాయి. ఈ మూడుపత్రికలుగూడా మా సంఘంచేసినపనినిగుర్తించి పల్లెత్తుమాటన్లేదు. పంతులుగారిని అభినందిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి. మా అభిప్రాయాలనే సంపాదకీయాలలో బలపరచాయి.

కాని శ్రీ శివరావుగారు అనూంతరంగా అభ్యుదయరచయితల సంఘంమీద పంతులుగారిమీద కమ్యూనిస్టుపార్టీని అడ్డం పెట్టుకొని విరుచుకుపడటానికి కారణాలు యేమిటో అలోచిద్దాం. శ్రీ శివరావుగారికి పంతులుగారిమీద వారి సంస్కారోద్యమం మీద పూర్తిగా వ్యతిరేకతవుంది. పంతులుగారి ఆశయాలను నెరవేర్చదలచిన అభ్యుదయ రచయితలసంఘాన్ని సూటిగా విమర్శించ సాహసించలేక పోయారు. అక్కడక్కడా కమ్యూనిస్టుపార్టీ అంటే, జాతీయవాదులలో కొందరికి అసంతృప్తిగావున్నట్టు చూచాం. దాన్ని లక్షించుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీని అడ్డుగా పెట్టి పంతులుగారిని తిడుతున్నారు. శివరావుగారు. చూడండి.

"పంతులుగారిని సంఘసంస్కరణకు మూలపురుషుడని, యుగపురుషుడని, మొదటి నవలను, మొదటి నాటకమును ఆయనే రచించి నాడని, ఆయనకు పూర్వం తెనుగులో వచనరచనమే లేదనే మొదలైన అతిమోక్తులతో కలుషితం"చేశామని శ్రీశివరావుగారు 15 జూన్ 1944 ఆంధ్రపత్రికలో వ్రాశారు.

"సర్వతోముఖమైన ఆంధ్రవికాసమునకు పాటుబడి కృతార్థులైన మహనీయుడు. అతడు నాడుపోషించిన సంఘసంస్కరణ బీజములు అనతికాలములో మహావృక్షములై ఫలించినవ"ని ఆంధ్రసర్వస్వం 77 పేజీ సంఘసంస్కరణమను వ్యాసంలో వ్రాశారు.

"వీరేశలింగంగారు నవీనాంధ్రదేశమునకును, ఆంధ్రవాఙ్మయమునకును యుగపురుషుడని శ్రీ రాయసం వెంకటశివుడుగారు నవంబరు 1935 లోనే ఆంధ్రపత్రికలో వ్రాశారు.

"ఒక్కకథానికతప్ప తక్కినఅన్ని వచన మార్గములనూ వీరేశలింగారే నిర్దేశించిరి. నవల, విమర్శము, జీవితచరిత్రము, వ్యాసము, ప్రహసనము ఇది యది యనకనే వచన వాఙ్మయమున యెన్నిభేదము లుండునో, అన్నిటిని సృష్టించి దానిని సర్వభోగ్యమైన సంపదగా పంతులుగారు వెదజల్లిరి"ని శ్రీ పింగళి లక్ష్మీకాంతముగారు ఆంధ్రసర్వస్వము 300 పేజీలో ఆంధ్రవాఙ్మయచరిత్ర అనువ్యాసంలో వ్రాశారు.

"నవీనభాషాభివృద్ధికి మార్గమునుజూపి ప్రసిద్ధిగాంచినది కీ. శే. కందుకూరి వీరేశలింగముగారనుట బహుజనాభిమతము... ఈపంతులుగారు తెలుగులో నాటకములు లేనపుడు శకుంతలమును తెనిగించి నాటకవిత్వమునకు మార్గమునూపె"నని జేలూరి శివస్వామిశాస్త్రిగారు 1920 ఆంధ్రసాహిత్య పరిషత్ పత్రికలో ఆధునికాంధ్రభాషాభివృద్ధి అనువ్యాసంలో వ్రాశారు.

"తెలుగులో వచనప్రబంధమును నేనే చేసితిని. మొదటినాటకమును నేనే రచించితిని. మొదటి ప్రకృతశాస్త్రమును నేనే రచించితిని. స్త్రీలకై మొదటివచనపుస్తకమును నేనే కూర్చితిని" అని పంతులుగారే వారిజీవితచరిత్ర రెండవభాగం, రెండవ ప్రకరణ 264 పేజీలో వ్రాసుకొన్నారు.

ఈపై అభిప్రాయాలన్నీ నాటక, నవల, వచనరచనలన్నీ పంతులుగారే మొదటసృష్టించారనీ, ఇదివరకు వ్రాసిన ప్రముఖులతో యేకీభవించుచూ మేము వ్రాశాము. శ్రీ శివరావుగారన్నట్లు పంతులుగారిని అశేష యోగ్యతలతోనూ కలుషితంగాను ఆంధ్ర అభ్యుదయ రచయితలసంఘం కొత్తగా పరిచయంచేయలేదనీ, పూర్వీకుల అభిప్రాయాలకనుసరించే వ్రాసిందని రుజువవుతోంది. శివరావుగారుపంతులుగారి గొప్పతనాన్ని అంగీకరించలేరనీ, పంతులుగారి సంస్కారోద్యమానికి వ్యతిరేకులనీ, అందుకనే కమ్యూనిస్టుపార్టీ పేరుపెట్టి పంతులుగారిని దారుణంగా తిడుతున్నారనీ విదితమవుతోంది. పంతులుగారి చారిత్రక యుగపురుషపాత్రను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు.

"పంతులుగారికి పూర్వమున్నూ వారి తరువాతనూ అనేకులు ప్రతిభాశాలులున్నారు. సంఘసంస్కర్తలున్నారు. ప్రజాసేవకులున్నారు. కృతికర్తలున్నారు" అని 16 జూన్ 1944 ఆంధ్రపత్రికలో శ్రీ శివరావుగారు వ్రాస్తున్నారు.

అనవసరంగా, అసందర్భంగా యిన్నిటిలా ఎందుకువ్రాశారు? వీరేశలింగంగారికి పూర్వం గాని, తరువాతగాని మహాపురుషులున్నారా, లేరా అన్నవాదన ఎందుకు తెచ్చారు? పంతులుగారిని చులకనచెయ్యడానికే. వారి సంస్కారోద్యమాన్ని వ్యతిరేకించడానికే. ఈవాదన అందుకే తెచ్చారు. పంతులుగారికన్నా అనేకమంది గొప్పవారున్నారని జ్ఞాపకంచేస్తున్నారు. వారందరికన్నా ఈ పంతులుగారేమన్నా ఘనుడా అని అడుగుతున్నారు. శ్రీ శివరావుగారు చెప్పిన కారణాలు చూపించినా, వీరెంతగా వ్యతిరేకించినా పంతులుగారు ప్రతిభాశాలి. మహాపురుషుడు. యుగకర్త. పూజనీయుడు. ఆయన ఆధునికాంధ్రజాతీయవికాసానికీ, సంస్కారోద్యమానికీ, సర్వతోముఖమైన సాంఘిక స్వాతంత్ర్యవృద్ధికీ పాటుబడినమూలపురుషుడు. ఆంధ్రులందరూ ఈవిషయాన్ని గుర్తించగలరు. అయినా శ్రీ శివరావుగారు ఈవిషయాలను కాదని త్రోసిపేస్తున్నారు. ఇది వీరి సంస్కారోద్యమ వ్యతిరేకతనే సూచిస్తుంది. వీరి జాతీయాభ్యుదయనిరోధకతనే వ్యక్తం చేస్తుంది. వీరికి సంస్కారోద్యమం మంటే గిట్టదు. అందువల్లే యింతగా వ్యతిరేకిస్తున్నారు. సంస్కారోద్యమం బలపడటం జూచి భయాన్ని వెల్లడిస్తున్నారు. ఆందోళనపడుతున్నారు.

"ఆయన తన సంఘసంస్కరణోద్యమ సందర్భంలో కులభేదాలు తీసివేయాలనీ, స్త్రీలు పురుషులూ సమానులనీ ఇంకా ఇలాగ పంతులుగారు చెప్పిన ఇతరమాటలను తీసుకొని ఈ హిందూసంఘాన్ని తిరుగతోడి కమ్యూనిస్టుసంఘ వ్యవస్థను నిర్మించడానికి పునాదులక్రింద వుపయోగింపవచ్చునని అనుకొన్నారు" అని 15 జూన్ 1944 ఆంధ్రపత్రికలో శ్రీశివరావుగారు వ్రాశారు.

పంతులుగారి ఆశయాలనే ప్రజలలో ప్రచారంచేస్తున్నామని అంగీకరిస్తున్నారు. ఈ ఆశయాలు హిందూసంఘాన్ని సంస్కరిస్తాయని ఒప్పుకుంటున్నారు. సంఘం సంస్కరించబడితే కమ్యూనిస్టుసమాజం నిర్మించబడుతుందా? ఈప్రశ్నకు ప్రతివక్కరూ కాదు కాదని సమాధానం చెప్తారు. శ్రీ శివరావుగారికి సంస్కారోద్యమంమీద వ్యతిరేకతేలేకపోతే ఈ హిందూసంఘాన్ని తిరుగతోడుతారనే సందేహాన్నెందుకు వెల్లడిస్తున్నారు? ప్రజలకు కమ్యూనిజమనే భూతాన్ని చూపి భయాన్నెందుకు కలిగిస్తున్నారు? సంస్కారోద్యమప్రచారానికి మూలపురుషులైన పంతులుగారి నెందుకు ఆడిపోసుకున్నారు?

పంతులుగారంటే పడదు. సంస్కారోద్యమంటే గిట్టదు. ఈవిషయాన్ని సూటిగా చెప్పకోలేకపోయారు. దమ్ములులేకపోయాయి. ప్రజలు సంస్కారోద్యమానికి వ్యతిరేకంగా చెప్పే ప్రతిమాటను త్రోసివేస్తారని శివరావుగారు గుర్తించారు. అందుకనే "కమ్యూనిస్టు వ్యతిరేకతను" అడ్డం పెట్టుకున్నారు. పంతులుగారు, కాంగ్రెసు వెదజల్లిన సత్సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రచారంచేస్తున్నారు.

జాతిని సంస్కరించడంమూలంగా, జాతిని అభివృద్ధిపరచడం కారణంగా కమ్యూనిస్టువ్యవస్థ తయారవుతుందట. హిందూసంఘం తిరుగతోడబడుతుందట. ఈవాచ్చారిక ఎందుకు చేస్తున్నారో ఆలోచించండి. అర్థంచేసుకోండి. ఇది చాలా ప్రమాదకరమైంది. దేశానికి అనర్థదాయకమయింది. అదిగదిగో! కమ్యూనిస్టు పెనుభూతమనే మాటలచాటున సంస్కారోద్యమ వ్యతిరేకప్రచారంచేస్తున్నారు. అతివేగంగా సాగిపోతున్న సంస్కారోద్యమప్రవాహాన్నరికట్టగపోతే చాలా ప్రమాదంవస్తుందేమో అని హెచ్చరికచేస్తున్నారో ఆలోచించండి. అర్థంచేసుకోండి. ఇది చాలా ప్రమాదకరమైంది. దేశానికి అనర్థదాయకమయింది. అదిగదిగో! కమ్యూనిస్టు పెనుభూతమనే మాటలచాటున సంస్కారోద్యమ వ్యతిరేకప్రచారంచేస్తున్నారు. అతివేగంగా సాగిపోతున్న సంస్కారోద్యమప్రవాహాన్నరికట్టగపోతే చాలా ప్రమాదంవస్తుందేమో అని హెచ్చరికచేస్తున్నారో ఆలోచించండి. ఈదేశానికి ఎందుకు చ